నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మూసాపేట: సైబర్ సిటీ 33 కెవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ భీమలింగప్ప తెలిపారు. మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆంజనేయనగర్, జనతానగర్, జనతానగర్ మెయిన్ రోడ్డు, రాయల్ ఫంక్షన్ హాల్, ఎస్‌పీనగర్, జేపీనగర్, గూడ్స్ షెడ్ రోడ్డు, ప్రగతినగర్, హబీబ్‌నగర్, ఆంజనేయనగర్, పుల్లారెడ్డి కాంపౌండ్, రెయిన్‌బో విస్టాస్ ఫేజ్ 1, 2, మెజెస్టిక్ హిల్స్, సైబర్ సిటీ 1, 2, 3 ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



పనులను పరిశీలిస్తున్న సబిహా బేగం

మోతీనగర్: అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని సఫ్దార్‌నగర్‌లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల మౌలిక కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. పనుల నాణ్యతలో రాజీపడవద్దన్నారు. రోడ్డు నిర్మించే సమయంలో స్థానికులు దగ్గరుండి రోడ్డు నిర్మాణ పనులను చూసుకోవాలన్నారు. దీనికి అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ హమీద్, ప్రధాన కార్యదర్శి సలీం తదితరులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న బండి రమేష్, సంఘం ప్రతినిధులు

బాలానగర్: మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మాల జంగం మహేశ్వర సంఘం ముద్రించిన నూతన సంవత్సర కేలండర్‌ను కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ సోమవారం బాలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సంఘం అధ్యక్షులు బొబ్బిలి రమేష్, జనరల్ సెక్రటరీ గౌరీ అమర్నాథ్, జాయింట్ సెక్రటరీ గౌడి కోటేష్, నిమ్మ సదానందం, బసవరాజ్, ప్రభు, ప్రభు లింగం, చక్రపాణి, యోగేశ్వర్, నయీమ్, మోసిన్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో హైడ్రా వలంటీర్ల సేవలు



బాలానగర్: బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో హైడ్రా వలంటీర్లు ట్రాఫిక్ విధుల్లో భాగంగా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. వాహనాలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్నారు. విధుల్లో ఉన్న వీరు సిగ్నల్ జంపింగ్ కాకుండా చూడటం, వృద్ధులు, పిల్లలు రోడ్డు దాటేటప్పుడు వారికి సహాయం చేయడం వంటివి చేస్తున్నారు. వాహనాలు రద్దీ సమయంలో ట్రాఫిక్ జామ్ కాకుండా చూడటంతో పాటు ప్రమాదాలు జరిగితే పోలీసులకు సమాచారం అందిస్తున్నారు.

ప్రజావాణికి 114 ఫిర్యాదులు

సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలపై కలెక్టరేట్ ప్రజావాణిలో 114 ఫిర్యాదలను రాత పూర్వకంగా అందజేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్‌ఓ హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ప్రజలను అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రజల దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇందులో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఏడాదిలో పెరిగిన ఓటర్లు 7.23 లక్షలు

- జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 29.48 లక్షలు
- అత్యధికంగా కుత్బుల్లాపూర్‌లో 7.34 లక్షల మంది ఓటర్లు
- అత్యల్పంగా కూకట్‌పల్లిలో 4.86 లక్షలు



సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో గత అసెంబ్లీ నుంచి ఇప్పటి వరకు ఏడాది వ్యవధిలో గణనీయంగా 7,23,063 మంది ఓటర్లు పెరిగారు. ఈ మేరకు సోమవారం జిల్లా ఎన్నికల యంత్రాంగం ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేసింది. జిల్లాలోని మేడ్చల్, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 2023 డిసెంబర్ (అసెంబ్లీ ఎన్నికల నాటికి)లో జిల్లా ఎన్నికల సంఘం ముద్రించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం మొత్తం ఓటర్లు 22,25,474 మంది ఉండగా, తాజాగా జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రకటించిన ముసాయిదా జాబితా ప్రకారం ఓటర్ల సంఖ్య 29,48,537 మంది ఉన్నట్లు వెల్లడించారు. ఇందులో పురుష ఓటర్లు 15,17,375 మంది కాగా, మహిళా ఓటర్లు 14,30,746 ఉన్నారు. అలాగే ఇతరులు 416 మంది ఉండగా, ఎన్‌ఆర్‌ఐ ఓటర్లు 729 మంది కాగా, సర్వీస్ ఓటర్లు 714 మంది ఉన్నారు. మేడ్చల్ జిల్లాలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 86,629 మంది తక్కువగా ఉన్నారు.

- గత అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో అత్యధికంగా పెరిగిన ఓటర్ల సంఖ్య 7,23,063 మంది ఉన్నారు. అలాగే కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2,17,799 మంది ఓటర్లు పెరగగా, మేడ్చల్‌లో 1,71,095 మంది ఓటర్లు, మల్కాజిగిరిలో 1,19,246 మంది ఓటర్లు, కూకట్‌పల్లిలో 1,13,197 మంది ఓటర్లు, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 1,01,892 మంది ఓటర్లు పెరిగారు.
- జిల్లాలో అత్యధికంగా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 7,34,051 మంది ఉండగా, అత్యల్పంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో 4,86,049 మంది ఓటర్లు ఉన్నారు.

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో ఓటర్లు, పోలింగ్ కేంద్రాల వివరాలు (డిసెంబర్ 2023)

నియోజకవర్గం	ఓటర్లు	పోలింగ్ కేంద్రాలు
మేడ్చల్	5,01,281	571
మల్కాజిగిరి	3,93,868	385
కుత్బుల్లాపూర్	5,16,252	457
కూకట్‌పల్లి	3,72,852	383
ఉప్పల్	4,41,145	386
మొత్తం	22,25,474	2,182

ఓటర్లు, పోలింగ్ కేంద్రాల వివరాలు (జనవరి 2025)

నియోజకవర్గం	ఓటర్లు	పోలింగ్ కేంద్రాలు
మేడ్చల్	6,72,376	601
మల్కాజిగిరి	5,13,114	418
కుత్బుల్లాపూర్	7.34.051	592
కూకట్‌పల్లి	4,86,049	417
ఉప్పల్	5,42,947	407
మొత్తం	29,48,537	2,435

నియోజకవర్గాల వారీగా పురుష, మహిళా, ఎన్‌ఆర్‌ఐ, సర్వీస్, ఇతరుల ఓటర్ల వివరాలు (జనవరి2025)

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	ఎన్‌ఆర్‌ఐలు	సర్వీస్‌ఓటర్లు
మేడ్చల్	3,43,299	3,29,017	60	40	158
మల్కాజిగిరి	2,57,578	2,55,522	14	261	242
కుత్బుల్లాపూర్	3,82,611	3,51,274	166	112	104
కూకట్‌పల్లి	2,53,218	2,32,703	128	136	45
ఉప్పల్	2,80,669	2,62,230	48	180	165
మొత్తం	15,17,375	14,30,746	416	729	714

ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం



మూసాపేట నుంచి తరలివెళ్తున్న కార్పొరేటర్ తదితరులు

మోతీనగర్: ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని మూసాపేట డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను దేశంలోనే అన్ని హంగులతో ఆధునీకరించిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోదీతోనే సాధ్యమైందని పేర్కొన్నారు. సోమవారం చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను దేశ ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా మోతీనగర్, అల్లాపూర్ డివిజన్‌ల నుంచి భారతీయ జనతాపార్టీ నాయకులు చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డీఏ హయాంలోనే ఎంఎంటీఎస్‌ను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. అదే విధంగా నగర ప్రజలకు అనుకూలంగా సులభంగా గమ్యస్థానాలకు చేరేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. చర్లపల్లి, సనత్‌నగర్, శంకర్‌పల్లి, సికింద్రాబాద్, వికారాబాద్ రైల్వే స్టేషన్‌లతోపాటు రాష్ట్రంలోని మరెన్నో రైల్వే స్టేషన్లు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి తరలి వెళ్లిన వారిలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మూసాపేట డివిజన్ అధ్యక్షుడు పిట్ల మనోహర్, ప్రధాన కార్యదర్శి ఎర్ర స్వామి, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టింగిల్కర్ నాగేశ్వరరావు, జిల్లా ఓబీసీ కార్యదర్శి గోనెల సుదర్శన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి బోనల సమర్పణ



బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ ఎల్బీనగర్‌లోని ముత్యాలమ్మ అమ్మవారికి స్థానిక ప్రజలు పెద్దఎత్తున బోనాలను సమర్పించారు. ఆలయంలో అమ్మవారి పాదాలు కన్పించడంతో అమ్మవారికి శాంతి చేయాలని ప్రజలు అమ్మవారికి ఘనంగా వేడుకలను నిర్వహించారు. సుమారుగా 200 మంది మహిళలు తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు అనుగుణంగా బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించి పూజలు చేశారు. ఈ వేడుకల్లో బీఆర్‌ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మేకల హరినాథ్, యువ నాయకుడు ముద్దం మల్లికార్జునయాదవ్, చందుయాదవ్ పాల్గొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు లలితాదేవి, సంతోషి, బుర్రి యాదగిరి, డీజే సాయి పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీపై కఠిన చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

కేపీహెచ్‌బీకాలనీ: సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో వీడియోల రికార్డింగ్ ఘటనపై పూర్తి విచారణ జరిపించి వెంటనే సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం జేఎన్‌టీయుహెచ్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలకు కళాశాలల్లో కూడా రక్షణ లేకుండాపోతుందని అన్నారు. మహిళా చట్టాలను కఠినంగా అమలు చేస్తే తప్ప మార్పురాదన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పృథ్వీ, విభాగ్ కన్వీనర్ శ్రీనాథ్, స్టేట్ యూనివర్సిటీస్ కో కన్వీనర్ నాగరాజ్ యాదవ్, స్టేట్ టెక్నికల్ సెల్ కన్వీనర్ ప్రశాంత్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్స్ పూజిత్, మనిషా, మేడ్చల్ జిల్లా కన్వీనర్ నగేష్, యశ్వంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రిషి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

కేలండర్, డైరీ ఆవిష్కరణ



జేఎన్‌టీయుహెచ్ కేలండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న డా. బాలకిష్టారెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ: జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ 2025 కేలండర్, డైరీని సోమవారం ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ డా. బాలకిష్టారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ డా. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల డైరెక్టర్లు, కాలేజీ ప్రిన్సిపాల్స్, హెచ్‌ఓడీలు, కాంట్రాక్ట్ అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ అడ్మినిస్ట్రేషన్ ఎట్‌ద డోర్ స్టెప్స్ ఆఫ్‌ది నీడీ పేరుతో పెన్షనర్ల కోసం ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. పెన్షనర్లు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ సమస్యలను ఆన్‌లైన్‌లో నివేదించవచ్చని తెలిపారు. అదే విధంగా అధ్యాపకులు 2016–19 మధ్యకాలం నాటి పే రివిజన్‌కు సంబంధించిన బకాయిలను విడుదల చేసినట్లు వెల్లడించారు. నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలపై చర్యలు తీసుకుంటున్నామని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఒప్పంద ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వీసీ వివరించారు.

రేపు 'సాక్షి' ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

మూసాపేట: మూసాపేటలోని కెనీఎం గ్రౌండ్‌లో 'సాక్షి' ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ఈనెల 8వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభమవుతాయని, మహిళలు అధికసంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు కూడా ఉంటాయని తెలిపారు. ఇతర వివరాలకు 9705348167, 9010014344 ఫోన్ నెంబర్‌లలో సంప్రదించగలరు.

ఆర్థిక సహాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న హరి

మూసాపేట: కూకట్‌పల్లి ఆర్‌టీసీ డిపో ఉద్యోగి హనుమంతరావు ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడంతో కూకట్‌పల్లి డిపో ఉద్యోగులందరూ కలిసి ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలను డిపో మేనేజర్ డి. హరి చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ హరి మాట్లాడుతూ డిపో ఉద్యోగి కె. హనుమంతరావు విధుల్లోకి వస్తుండగా మార్గమధ్యలో గుండెపోటుతో మరణించడం బాధాకరమని అన్నారు. తోటి ఉద్యోగులందరూ కలిసి ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం మంచి విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఎం.ఎఫ్. రాజేశ్వరి, వెల్ఫేర్ మెంబర్ శ్రీనివాస్, లక్ష్మి, ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది, మెకానిక్‌లు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు.. వేతనాలు చెల్లించాలి



సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో పెండింగ్‌లో మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనాలు విద్యార్థులకిచ్చే మెనూ చార్జీలు వెంటనే ఇవ్వాలని యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఉన్నికృష్ణన్ డిమాండ్ చేశారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి, వంట చేసి విద్యార్థులకు భోజనం పెడుతున్నారని పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ప్రేమలత, ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ.. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం జిల్లా విదాశాఖ అధికారి విజయకుమారికి వినతి పత్రం అందజేశారు. ఇందులో భాగ్య, విజయలక్ష్మి, మంజుల, వసంత మధ్యాహ్న భోజనం కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా మ్యాథ్స్ జిల్లా స్థాయి పోటీలు



విద్యార్థులతో విశ్వం ఎడ్‌టెక్ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని హైటెక్ మాడ్రన్ హైస్కూల్‌లో విశ్వం ఎడ్‌టెక్ అబాకాస్ అండ్ వేదిక్ మ్యాథ్స్ జిల్లా స్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా నుంచి 55 పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచారు. అబాకాస్ అండ్ వేదిక్ మ్యాథ్స్ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులలో ప్రథమ ద్వితీయ బహుమతులలో 36మంది విద్యార్థులు విజేతలుగా ఎంపికయ్యారు. వీరందరు ఫిబ్రవరి 2వ తేదీన స్టేట్ లెవల్ పరీక్షల్లో పాల్గొంటారని విశ్వం ఎడ్‌టెక్ జోనల్ మేనేజర్ రాజ్‌కుమార్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లల్లో మ్యాథ్స్ అంటే ఎంతో భయం ఉంటుందని అబాకాస్ నేర్చుకోవడం వల్ల విద్యార్థులలో సృజనాత్మక శక్తి, జ్ఞాపక శక్తి పెంపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. మ్యాథ్స్ అంటే భయం పోయి ఉన్నతంగా ఎదిగేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విశ్వం టీం ప్రతినిధులు రాకేష్‌రెడ్డి, శ్రీధర్, వెంకట్, మహేష్, జీవన్‌రెడ్డి, సతీష్, సెల్వకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాలాపై గోడ పనుల పరిశీలన



నాలాను పరిశీలిస్తున్న పండాల సతీష్ గౌడ్ తదితరులు

బాలానగర్: ఫతేనగర్ నాగార్జున కాలనీ అక్షయ ఎన్‌క్లేవ్ వద్ద గతనెలలో నాలాపై ఉన్న చైన్‌లింక్ మెష్ పడిపోవడంతో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ని కలిసి సమస్య తీవ్రతను వివరించారు. వందలాది మంది విద్యార్థులు ఈ నాలాపై నడుస్తుంటారని తెలిపారు. వెంటనే జోనల్ కమిషనర్ రూ. 12 లక్షల 50 వేల రూపాయల నిధులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో మంజూరు చేశారు. ఈ సందర్భంగా డీఈ స్రవంతితో కలిసి సోమవారం నాలా ప్రాంతాన్ని కార్పొరేటర్ పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శశి, బాగయ్య, సలావుద్దీన్, ఈశ్వర్, శ్రవణ్‌గుప్తా, అబ్దుల్, మాలిక్ బషార్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



విశేష అలంకరణలో అమ్మవారు



అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భక్తులు

మోతీనగర్: మూసాపేట డివిజన్ మోతీనగర్, కబీర్ నగర్, అవంతినగర్‌లో వేంచేసియున్న శివరామాంజనేయస్వామి దేవాలయం ఆవరణలో సోమవారం లలితా పరమేశ్వరి అమ్మవారికి శ్రీశైలం పీఠాధిపతుల సమక్షంలో విశేష అలంకరణతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు విధముల శ్రీదేవి ఖడ్గమాల, అర్చన ఖడ్గమాల, హోమం, విశేష అర్చనలు నిర్వహించారు. మోతీనగర్ ప్రాంతంలో మొట్టమొదటిసారి శ్రీలలిత పరమేశ్వరిదేవి అమ్మవారికి ఇటువంటి పూజలు నిర్వహించటం చాలా ప్రాముఖ్యతను సంతరించుకుందని ఆలయ ప్రధాన సేవకుడు రమేష్ అయ్యంగార్ తెలిపారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



హెల్త్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న పండాల సతీష్ గౌడ్

బాలానగర్: వైద్య శిబిరాలతో పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ రే ఆఫ్ జాయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాస్త్రీనగర్‌లో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపును సోమవారం ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంపులో దాదాపు 150 మంది స్థానికులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే శక్తిలేక ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారని, ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ద్వారా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాకీర్, కుతాడి రాములు, జగన్ గౌడ్, లక్ష్మణ్, విశ్వనాథ్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలో తిరుపతిరావు ప్రతిభ



తిరుపతిరావును సన్మానిస్తున్న జాహెద్ షరీఫ్ బాబా

మోతీనగర్: దేశం నాకేమిచ్చింది కాకుండా.. దేశానికి నేనేమి చేశానని తనకు తాను ప్రశ్నించుకున్నప్పుడే మన దేశం ప్రపంచంలోనే నెంబర్ 1 స్థానంలో ఉంటుందని పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహ్మద్ జాహెద్ షరీఫ్ బాబా పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్, పర్వత్‌నగర్‌కు చెందిన ఇ. తిరుపతిరావు ఢిల్లీ నోయిడాలో ఈ నెల 3వ తేదీన జరిగిన వరల్డ్ ప్రో చాంపియన్ వెయిటింగ్ పోటీలో రెండో స్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం పర్వత్‌నగర్‌లో స్థానికులు, సంక్షేమ సంఘం ప్రతినిధులు తిరుపతిరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ తనకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తే దేశ స్థాయిలోనే కాకుండా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మంచి గుర్తింపు తీసుకురావటానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఇంత వరకు తనకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, ఎన్. రాజారావు, మోగిలి రాజు, యాది, కిషోర్, ఇ. రాజు, రమాకాంత్ తదితరులుపాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలు పాటించి ఊళ్లకు వెళ్లండి

బాలానగర్ సీఐ నర్సింహారాజు



బాలానగర్ సిఐ నర్సింహారాజు

బాలానగర్: సంక్రాంతి పండుగకు ఊళ్లకు వెళ్లేవారు ముందస్తు జాగ్రత్తలు పాటించి ఊళ్లకు వెళ్లాలని బాలానగర్ పోలీస్‌స్టేషన్ సీఐ నర్సింహరాజు సూచించారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా నర్సింహారాజు ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు కూడా తమ కాలనీ, ఇళ్లు, పరిసరాల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. ఊరు వెళుతున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలన్నారు. విలువైన వస్తువులు స్కూటర్ డిక్కీ, కారులో పెట్టరాదన్నారు. ద్విచక్ర వాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలని, రోడ్లపై నిలుపరాదన్నారు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచుకోవద్దని, తమతో పాటే తీసుకెళ్లాలని సూచించారు. ఇంటికి తాళం కనిపించకుండా డోర్ కర్టెన్ వేయాలన్నారు. ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచుకోవాలన్నారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలని సూచించారు. దూరప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు తెలపాలన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా తిరుగుతుంటే 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీస్ వాట్సాప్ నెంబర్ 9490617444కు సమాచారం ఇవ్వాలని కోరారు.